WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

Facebook.varadhinews

విశ్వ
# వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

సంపుటి:1
సంచిక:102
సోమవారం,
03.03.2025

# పాలమూరు ద్రోహి కేసీఆర్

## జిల్లాను పడావు పెట్టింది వారే

- నమ్మినందుకు నట్టేట ముంచాడు
- ఏడాది కాక ముందే నన్ను
- దిగిపో అంటున్నరు బీఆర్ఎస్ సన్నాసులు
- పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేకపోతున్నరు
- మాకు తిక్కరేగితే డొక్క చించి డోలు కడతం
- ఎస్ఎల్బీసీ పాపం కేసీఆర్‌దే
- మోడీ మంచోడే.. కిషన్ రెడ్డి సైంధవుడు
- కేంద్రం నుంచి ఏది వచ్చినా తనవల్లేనని గొప్పలు
- వనపర్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి



"పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే కొంతమంది ఓర్వలేకపోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి బహిరంగ సభలో పాల్గొన్న సీఎం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు, ప్రతిపక్షాలపై కూడా విమర్శలు చేశారు. తాను రాజకీయాల్లో రాణించడంలో వనపర్తి పాత్ర ఎంతో ఉందని, వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

**వారధి, స్టేట్ బ్యూరో:**
"వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ" అని రేవంత్ వెల్లడించారు.

**ఎస్ఎల్బీసీ పాపం కేసీఆర్‌దే**
కేసీఆర్ పదేళ్ల పాటు ఫామ్ హౌస్‌లో పడుకొని ప్రజల గురించి ఆలోచించలేదని సీఎం రేవంత్ విమర్శించారు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని, వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచించారా? పదేళ్లలో పాలమూరు ప్రాజెక్ట్‌ను ఎందుకు పూర్తి

..మిగతా 2 లో



# టన్నెల్ రెస్క్యూలో రోబోలు

- అవసరమైతే నిర్మాణంలోనూ వాడే యోచన
- ప్రమాద ఘటనపై ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతం
- కార్మికుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం
- 8 మంది కార్మికులు ఏమయ్యారో తెలీదు..?
- సహాయక చర్యలు మరో 2–3 రోజుల్లో పూర్తవుతాయి
- సమస్యలను అధిగమించి ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- ఎస్ఎల్బీసీ దుర్ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి
- సొరంగం ప్రమాద స్థలం, సహాయక చర్యల పరిశీలన

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో :**
తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం ఎస్ ఎల్‌బీసీ టన్నెల్ పనుల విషయంలో నిర్లక్ష్యం వహించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శ్రీశైలం ఎడమ గట్టు ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో దుర్ఘటన జరిగిన తొమ్మిది రోజులకు ఆయన ఘటనా స్థలాన్ని మంత్రుల బృందంతో కలిసి పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన విషయాలను

..మిగతా 2 లో

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్

- నేటి నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు
- 5 స్థానాలకు 20న ఎన్నికలు
- ఇంకా ఖరారు కాని అభ్యర్థులు

**వారధి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో మరో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్‌విడుదలైంది. మొన్నటివరకు రెండు ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగ్గా వాటి ఫలితాలు నేడు వెలువడనున్నాయి. సోమవారం నుంచి ఎమ్మెల్యే కోటా ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై ఈనెల 10 వతేదీ వరకు నామినేషన్లు స్వీకరణ ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణకు గడువు, 20 వ తేదీన పోలింగ్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనుండగా సాయంత్రం 5 గంటలకు




..మిగతా 2 లో



# ఉగాదికి గద్దర్ అవార్డులు

- ప్రతి ఏటా అందజేస్తాం
- కళాకారులు, వాగ్గేయకారులను ఎప్పుడూ గౌరవిస్తాం
- సంగీత నాటక అకాడమీ కళాకారులకూ అవార్డులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

..మిగతా 3 లో

# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు..?

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- 15న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి
- ఈ సమావేశాల్లోనే బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై తీర్మానం
- శాసనసభ, శాసనమండలి ప్రోరోగ్
- ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




**వారధి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు మార్చి రెండో వారంలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈనెల 12వ తేదీ నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. తొలిరోజు గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం ఉండనున్నది. 14వ తేదీ హోలీ పండుగ సెలవు. తిరిగి 15వ తేదీన సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అదే రోజున ప్రభుత్వం ఉభయ సభల్లో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క శాసనసభలో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఈ సమావేశాల్లో మున్సిపల్, వ్యవసాయ శాఖకు సంబందించి తెలంగాణ సీడ్ బిల్‌తో పాటు మరికొన్ని బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

**ఈ సెషన్‌లోనే బీసీ, ఎస్సీ రిజర్వేషన్లపై తీర్మానాలు..**
ఈనెల 6న రాష్ట్ర మంత్రివర్గ

..మిగతా 2 లో

# రాష్ట్రానికి మరో ఎయిర్‌పోర్ట్

- సాధ్యాసాధ్యాలపై పరిశీలన జరుగుతోంది
- మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను రెండున్నరేళ్లలో పూర్తిచేస్తాం
- ఈ ఎయిర్‌పోర్టుకు గత సర్కారు సహకరించలేదు
- భూసేకరణ ఎంత త్వరగా చేస్తే పనులు అంత తర్వగా చేస్తాం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

..మిగతా 3 లో



# నేడు ఎమ్మెల్సీ కౌంటింగ్

- రాత్రి వరకు టీచర్‌ఫలితాలు వచ్చే చాన్స్
- రెండు రోజుల్లో గ్రాడ్యుయేట్స్ ఫలితం
- కౌంటింగ్ కోసం మూడంచెల భద్రత
- పొరపాట్లకు తావులేకుండా ముందు జాగ్రత్తలు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే..



**వారధి, స్టేట్ బ్యూరో:**
మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గత నెల 27న ఎన్నికలు జరగగా.. సోమవారం ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. కరీంనగర్‌మెదక్‌నిజామాబాద్‌ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు ఉపాధ్యాయ నియోజకవర్గానికి కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో, వరంగల్ ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఇప్పటికే మాక్ కౌంటింగ్ నిర్వహించారు.

**సాయంత్రానికి టీచర్స్‌ఎమ్మెల్సీ ఫలితాలు..**
కరీంనగర్‌మెదక్

..మిగతా 2 లో




# వరుణ్ మ్యాజిక్..

- కివీస్‌ను చిత్తు చేసిన భారత్..
- 44 పరుగుల తేడాతో విజయం
- 205 పరుగులకే కివీస్ ఆలౌట్
- రేపు సెమీస్‌లో ఆస్ట్రేలియాతో పోరు

..మిగతా 3 లో

www.varadhinews.com
2
సోమవారం,
03.03.2025
విశ్వ
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# నేడు ఎమ్మెల్సీ కౌంటింగ్

మొదటి పేజీ తరువాయి



నిజామాబాద్ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంలో 2,50,106 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గంలో 24,895 మంది, వరంగల్ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 24,139 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు మూడు రోజులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు 36 గంటల చొప్పున సమయం పట్టే అవకాశాలు ఉన్నాయని ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం 7 గంటలకు అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లను తెరుస్తారు. అనంతరం కౌంటింగ్ కేంద్రంలోని టేబుళ్ల వద్దకు తీసుకువస్తారు. కరీంనగర్ కౌంటింగ్ కేంద్రంలో 35 టేబుళ్లు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఓట్ల కోసం 21 టేబుళ్లు, ఉపాధ్యాయ ఓట్ల కోసం 14 టేబుళ్లను వినియోగించుకోనున్నారు. ఇక్కడ 800 మంది సిబ్బంది పాల్గొననున్నారు. నల్గొండలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద 25 టేబుళ్లను ఏర్పాటు చేశారు. లెక్కింపు ప్రక్రియలో 350 మంది సిబ్బంది పాల్గొంటున్నారు.

**మూడంచెల భద్రత...**

ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సెంట్రల్, స్టేట్, స్థానిక పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్ వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరాయంగా కొనసాగనున్నది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుండగా, పూర్తయ్యే సరికి సుదీర్ఘ సమయం తీసుకోనున్న నేపథ్యంలో మూడు షిఫ్టుల్లో లెక్కింపు సిబ్బంది విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టారు.

**విజేతను ఎలా నిర్ణయిస్తారంటే..**

సాధారణ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థి విజయం సాధించినట్లు ప్రకటిస్తారు. కానీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లుబాటయ్యే ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు సాధించిన వ్యక్తిని విజేతగా ప్రకటిస్తారు. ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో ముందుగా కోటాను నిర్ధారించాల్సి ఉంటుంది. పోలైన ఓట్లలో చెల్లని ఓట్లను తీసేసి, చెల్లుబాటయ్యే ఓట్ల లెక్క తేలుస్తారు. మొత్తం చెల్లబాటయ్యే ఓట్లలో 50 శాతం లెక్కకడతారు. 50 శాతానికంటే ఒక్క ఓటు ఎక్కువగా సాధించిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. ముందుగా ఓట్లను కట్టలుకడతారు. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల కోసం ఒక్కొక్కరికి ఒక డబ్బా కేటాయించి వారు పొందిన ఓట్లను ఆ డబ్బాల్లో వేస్తారు. ఆ తర్వాత అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కగడతారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తర్వాత ఏ అభ్యర్థికి 50 శాతం కంటే ఎక్కువ ఓట్ల కోటాను చేరుకోకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభిస్తారు.

**ఎలిమినేషన్ ఎలా చేస్తారంటే...**

ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా అందరి కంటే తక్కువ ఓట్లు సాధించిన వ్యక్తికి వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. వాటిని పైనున్న అభ్యర్థులకు బదిలీ చేస్తారు. ఒక అభ్యర్థి ఎలిమినేషన్ తర్వాత కోటా ఓట్లు ఎవరికి రాకపోతే మరో అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ.. కోటా ఓట్లు వచ్చే వరకు ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగిస్తారు. ఎప్పుడైతే విజయానికి అవసరమైన కోటా ఓట్లు అభ్యర్థి సాధిస్తారో అప్పుడు అతడిని విజేతగా ప్రకటిస్తారు. పట్టభద్రుల ఓట్లు లక్షల్లో ఉండటం ద్వారా వాటి లెక్కింపు ప్రక్రియ ఆలస్యమవుతుంది. టీచర్స్ ఓట్లు తక్కువ సంఖ్యలో ఉండటంతో ఓట్ల లెక్కింపు త్వరగా పూర్తవుతుంది..

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

లెక్కింపు ఉంటుంది. ఈనెల 24 వతేదీ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది. ఈనెల 29వ తేదీలోగా ఐదుగురు ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గె మల్లేశం, మిర్జా రియజుల్ హుస్సేన్ ఇఫెండీ పదవి గడువు ముగియనుంది. వీరి స్థానంలో కొత్తవారిని భర్తీ చేసేందుకు శానససభ్యులు తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలి. అందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది.

**ఖరారు కాని పార్టీల అభ్యర్థులు**

ఐదు ఎమ్మెల్సీ సీట్లకు అధికారం కాంగ్రెస్ నుంచి చాలా మంది ఆశావాహులు క్యూ కట్టారు. సామాజిక సమీకరణ వారీగా ఇవ్వాలని పార్టీలో డిమాండ్ పెరిగింది. గతంలో ఎమ్మెల్యేలుగా అవకాశం లభించని వారంతా తమకే ఇవ్వాలని హైకమాండ్ పై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఒక ఎమ్మెల్సీకి 21 ఓట్లు అవసరం అందులో అధికారం కాంగ్రెస్ ఎక్కువగా ఉండటంతో మెజార్టీ సీట్లు కైవసం చేసుకుంటోంది. అదే విధంగా ప్రతిపక్ష బీఆర్ఎస్‌గత ఎన్నికల్లో 39 సీట్లు గెలువగా, ఒక సీటుకు ఉప ఎన్నికలు జరగడంతో 38 సీట్లు ఉండగా అందులో 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. ప్రస్తుతం ఆపార్టీ బలం 28 మాత్రమే ఉంది. ఒక సీటుకు పోటీ చేసే చాన్స్ ఉంది. అందులో కూడా పోటీ తీవ్రంగా ఉండటంతో ఎవరికి ఇవ్వాలనే అంశంపై బీఆర్ ఎస్‌పెద్దలు కుస్తీ పడుతున్నారు. మరో మూడు నాలుగు రోజుల్లో అభ్యర్థులు తేలవచ్చని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన సీనియర్ల అభిప్రాయపడుతున్నారు. అదే విధంగా మజ్లిస్‌పార్టీకి ఏడుగురు ఎమ్మెల్యేలు, బీజేపీకి 8 మంది ఉండగా వీరు సొంతంగా పోటీ చేసే అవకాశం లేదు. ఎవరికి మద్దతు ఇస్తారో వేచి చూడాల్సిందే.

# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు..?

మొదటి పేజీ తరువాయి

దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించడంతో పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణలో ఉప కులాలకు రిజర్వేషన్లు అంశాలపై ఈ సమావేశాల్లోనే సభలో తీర్మానం చేయనున్నట్లు సమాచారం. సభ ఆమోదించిన తీర్మాణాలను కేంద్రం ప్రభుత్వ ఆమోదానికి పంపించనున్నారు. 10వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రధాని వద్దకు అఖిలపక్ష నేతలను తీసుకువెళ్ళనుట్టు సీఎం ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే.

తెలంగాణ శాసనసభ, శాసనమండలిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రోరోగ్ చేశారు. అందుకు అనుగుణంగా నోటిఫికేషన్ జారీ అయింది. డిసెంబరులో ప్రారంభమైన సమావేశాలను ప్రోరోగ్ చేయకుండానే మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం, ఎస్సీ వర్గీకరణ, కులగణన నివేదికలపై ప్రకటన కోసం కొనసాగించారు. తాజాగా ఉభయసభలను ప్రోరోగ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలలో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. దీంతో శాసనసభ, మండలిని ప్రోరోగ్ చేశారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించాల్సి ఉంటుంది.

# పాలమూరు ద్రోహి కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

చేయలేదు? బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? అని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ పదేళ్ల పాటు పడావు పెట్టడంతో కుప్పకూలిపోయిందని, ఈ పాపం కేసీఆర్‌ది కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించుకుంటు కేసీఆర్ చూడలేదా? ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా? మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీగా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు? అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**ప్రాజెక్టులను అడ్డుకుంటున్నది కిషన్ రెడ్డే**

మెట్రో విస్తరణ అనుమతులు, మూసీ నది ప్రక్షాళనకు నిధులు, రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. 12 ఏళ్ల మోదీ పాలనలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని సీఎం అన్నారు. కిషన్ రెడ్డి కడుపు నిండా అసూయ, కుళ్ళు పెట్టుకుని కాళ్లలో కట్టెలు పెడుతున్నాడు, హైదరాబాద్ కు కేంద్ర మంత్రి వచ్చి సమీక్ష చేస్తే కిషన్ రెడ్డి ఎందుకు హాజరుకాలేదు? ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి వస్తే గల్లీలో ఉన్న నువ్వు ఎందుకు సమీక్షకు రావు? కిషన్ రెడ్డి దుర్బుద్ధి తెలంగాణ ప్రజలకు తెలుసు అని సీఎం రేవంత్ విమర్శించారు. రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదామని సీఎం రేవంత్ కోరారు. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లారు, కేంద్ర మంత్రి శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లారు, సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురాడం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోంది, మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదు? కిషన్ రెడ్డి ఎందుకు పాములా బుస కొడుతున్నవు.. ఎందుకు పగ పడుతున్నవు? తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడు.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడని సీఎం విమర్శించారు. తన మిత్రుడు కేసీఆర్‌కు అధికారం పోయిందని కిషన్ రెడ్డి బాధపడుతున్నాడని అన్నారు.

**తిక్క రేగితే డొక్క చించి డోలు కడతం**

పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యానని సీఎం రేవంత్ అన్నారు. పాలమూరును పడావు పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు. మహిళలు ఆశీర్వదిస్తే తాను మరో 15-20 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉంటానని బీఆర్ ఎస్ , బీజేపీ నాయకులు భయపడుతున్నారన్నారు. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా? అని ప్రశ్నించారు. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేసీఆర్ చెప్పే హరి కథలు, పిట్టకథలు నడవు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి, నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు అని సీఎం అన్నారు.

**22 వేల కోట్ల రుణమాఫీ నిజామా..? కాదా..?**

25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని విమర్శిచారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే 50 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారని, అందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.4500 కోట్ల చెల్లించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

**మహిళలకు అండగా ఉంటాం..**

స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని అన్నారు. వనపర్తి సాక్షి గా ఈ రోజు రూ.1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని, అయినా కూడా స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదే అని సీఎం రేవంత్ ప్రకటించారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అని ప్రశ్నించారు. అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశామని, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించామని సీఎం గుర్తు చేశారు.



## వనపర్తి జిల్లాలో రూ.879.80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం, మండలాల్లో రూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 510 కోట్లు, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెట్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, రూ. 35 కోట్ల వ్యయంతో సి.ఆర్.ఆర్. రోడ్ల పనులు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 12.60 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్‌చార్జ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలో 55,163 ఉద్యోగాలు..

రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతో ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారని, 10 ఏళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పకొచ్చారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించినట్లు వెల్లడించారు.

# టన్నెల్ రెస్క్యూలో రోబోలు


మొదటి పేజీ తరువాయి

సంబంధిత ఏజెన్సీలను, ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టన్నెల్ పనులు చేసే సంస్థకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్నారు. పైగా ఆ సంస్థ విద్యుత్ బకాయిలు చెల్లించలేదని విద్యుత్ నిలిపివేశారని, విద్యుత్ లేకపోవడంతో టన్నెల్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టిందని, సంస్థకు బిల్లులు చెల్లించి, సాంకేతిక నిపుణులతో చర్చించి సమస్యలు పరిష్కరించామన్నారు. మిషనరీకి సంబంధించి స్పేర్ పార్ట్స్ అమెరికా నుంచి తెప్పించి పనులను వేగంగా పూర్తి చేసి నల్లగొండ, పాలమూరు జిల్లాలకు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని మేం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగిందన్నారు. ఇది అనుకోని ప్రమాదం.. ఇలాంటి విపత్తులు జరిగినపుడు రాజకీయాలకు అతీతంగా ఏకమై సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా బాధిత కుటుంబాలపై సానుభూతి చూపించి వారిని ఆదుకోవాలి కానీ ప్రతిపక్షాలు రాజకీయం చేసి మాట్లాడడం సరైనది కాదన్నారు. ఆర్మీ, టన్నెల్ నిష్ణాతులతో సహా 11 డిపార్ట్ మెంట్స్ సహాయక చర్యల్లో పనిచేస్తున్నాయని, వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.

**8 మంది ఎలా ఉన్నారో..?**

టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారో ఇప్పటికీ ఒక అంచనాకు రాలేదని.. ఈ సమస్య ఒక కొలిక్కి రావడానికి మరో రెండు, మూడు రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారన్నారు. కన్వేయర్ బెల్ట్ పాడవడంతో లోపల మట్టిని బయటకు తరలించడం ఇబ్బందిగా మారిందని.. రేపటి లోగా కన్వేయర్ బెల్ట్ ను రిపేర్ చేస్తే లోపల ఉన్న మట్టిని బయటకు తరలించడం సులువు అవుతుందని అన్నారు. ఆ ఎనిమిది మంది లోపల ఎక్కడ చిక్కుకుపోయారో, ఎక్కడ మిషనరీ పాడైపోయిందో అధికారులు ఇంకా పూర్తిస్థాయి అంచనాకు రాలేదని ప్రమాదం జరిగిన రోజు నుంచి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. ఇది ఒక విపత్తు.. మనందరం ఏకతాటిపై నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ప్రతి పక్షాలకు విజ్ఞప్తి చేశారు. గతంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ పవర్ జనరేషన్ లో ప్రమాదం జరిగితే నాడు ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్కడికి వెళ్లనివ్వలేదని.. ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా నేను వస్తే నన్ను జైల్లో పెట్టారన్నారు. దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ఎక్కడ మరణించినా ఆనాడు ప్రభుత్వం విపక్షాలను అనుమతివ్వలేదని.. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అక్కడకు వెళ్ళలేదు కానీ ఇవాళ మేం ఘటన జరిగిన వెంటనే ఉత్తమ్ కుమార్ రెడ్డిని పంపి, కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని సంస్థలను ఇక్కడికి రప్పించామన్నారు.

ప్రపంచంలోనే ఇది అతిపెద్ద టన్నెల్ అని.. మేం మనోధైర్యం కోల్పోలేదని... ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలను ఆదుకోవడంతో పాటు ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. ఈ సమస్య పరిష్కరించేందుకు అవసరమైతే



రోబోలను ఉపయోగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలనే పట్టుదలతో ఉందని.. ఇందుకు మీరంతా సహకరించాలని కోరారు. సీఎం వెంట భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జిల్లా ఎస్పీ బాదావత్ సంతోష్, పోలీసు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

www.varadhinews.com

3

సోమవారం, 03.03.2025

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

GENERAL NEWS

జనరల్ న్యూస్

# రాష్ట్రానికి మరో ఎయిర్‌పోర్ట్

- సాధ్యాసాధ్యాలపై పరిశీలన జరుగుతోంది
- మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను రెండున్నరేళ్లలో పూర్తిచేస్తాం
- ఈ ఎయిర్‌పోర్టుకు గత సర్కారు సహకరించలేదు
- భూసేకరణ ఎంత త్వరగా చేస్తే పనులు అంత తర్వగా చేస్తాం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించకపోవడం వల్లే మామునూరు ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ఆలస్యమైందని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కేంద్రం ఒత్తిడి వల్ల భూ కేటాయింపులు జరగడంతో 8 నెలల్లోనే క్లియరెన్స్ ఇచ్చామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. హైదరాబాద్‌లోని కవాడీగూడలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ విమానాశ్రయం గతంలో ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా ఉండేదని ఆయన వివరించారు. 1981 వరకు ఇక్కడి నుంచి రాకపోకలు కొనసాగేవని గుర్తు చేశారు. క్రమేపీ హైదరాబాద్ అభివృద్ధి చెందడం వల్ల విమానాశ్రయం హైదారాబాద్‌కు షిఫ్ట్ అయ్యిందని వివరించారు. అయినప్పటికీ అక్కడి ప్రజలు అనేక పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ విషయంలో కొన్ని సమస్యలు వచ్చాయని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఎయిర్‌పోర్టుకు 2800 మీటర్ల రన్‌వే అవసరమని ఆయన తెలిపారు. 280 ఎకరాలు అదనంగా భూసేకరణ అవసరమని కేంద్రం నుంచి ప్రతిపాదనలు వచ్చాయని వివరించారు. గత ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేనందు వల్లే ఆలస్యమైందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. భూసేకరణ పూర్తయిన రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన వివరించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎన్‌వోసీ తీసుకొని క్లియరెన్స్ ఇచ్చామని అన్నారు. భద్రాద్రి ఎయిర్‌పోర్టు విషయంలో గతంలో ఒక స్థలాన్ని ప్రతిపాదించినట్లుగా ఆయన తెలిపారు. గతంలో సూచించిన స్థలం ఫీజిబులిటీగా లేదని వివరించారు. మరో స్థలం ప్రతిపాదించారని తెలిపారు. భద్రాద్రి విషయంలో కొత్త స్థలంపై ఫీజిబులిటీని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# ఉగాదికి గద్దర్ అవార్డులు

- ప్రతి ఏటా అందజేస్తాం
- కళాకారులు, వాగ్గేయకారులను ఎప్పుడూ గౌరవిస్తాం
- సంగీత నాటక అకాడమీ కళాకారులకూ అవార్డులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**వారధి, స్టేట్ బ్యూరో:**

గద్దర్ అవార్డులను ఉగాది రోజున ఇవ్వాలని నిర్ణయించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నాటక పోటీలు నిర్వహించి, నాటకాలను ప్రదర్శించే కళాకారులకు కూడా అవార్డులు ఇస్తామన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. సినిమా రంగంలో విశేష ప్రతిభ కనబర్చిన వారికి గద్దర్ అవార్డులు ఇస్తామని సీఎం రేవంత్ ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆదివారం (మార్చి 2) హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో శ్రీభక్త రామదాసు జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మంత్రి సీతక్క జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ''శ్రీ భక్త రామదాసు జన్మించిన జిల్లా నుంచి నేను ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది. భక్త రామదాసును స్ఫూర్తిగా తీసుకొని అనేకమంది సంగీత విద్వాంసులుగా వాగ్గేయకారులుగా ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న. ప్రజా ప్రభుత్వం కళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుంది. రాష్ట్రంలో కళలను ముందుకు తీసుకువెళ్లే వారికి అన్ని వసతులు కల్పిస్తాం'' అని తెలిపారు.

# ప్రజలకు 'అడుక్కోవడం' అలవాటయింది

**వారధి, నేషనల్ బ్యూరో:**

మధ్యప్రదేశ్ మంత్రి ప్రహ్లాద్ పటేల్ శనివారం ప్రజలు అందించే వినతిపత్రాలను 'యాచించడం'గా అభివర్ణించిన తర్వాత వివాదానికి దారితీసింది. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో వీరాంగన రాణి అవంతిబాయి లోధి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. మధ్యప్రదేశ్ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి ప్రహ్లాద్ పటేల్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజలు ప్రభుత్వం నుంచి అడుక్కోవడం అలవాటు చేసుకున్నారని అన్నారు. నాయకులు వస్తే వినతిపత్రాలతో నిండిన బుట్టను అందజేస్తారని.. వేదికపై వారికి దండలు వేస్తారని.. వారి చేతుల్లో ఒక లేఖను ఉంచుతారని వ్యాఖ్యానించారు. ఇది మంచి అలవాటు కాదన్నారు. అడగడానికి బదులుగా ఇచ్చే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు.

ఇది సంతోషకరమైన జీవితానికి దారి తీస్తుందని.. సంస్కారవంతమైన సమాజాన్ని నిర్మించడం సహాయపడుతుందని ఆయన చెప్పుకొచ్చారు. ఉచితాలపై అధికంగా ఆధారపడటం సమాజాన్ని బలోపేతం చేయడానికి బదులుగా బలహీనపరుస్తుందని ఆయన అన్నారు. ఈ యాచకుల సైన్యం సమాజాన్ని బలోపేతం చేయడం లేదని.. అది బలహీనపరుస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉచితాలకు ఆకర్షితులవడం అంటే ధైర్యవంతులైన అమరవీరులను గౌరవించడం కాదన్నారు. ఎప్పుడైనా అడుక్కున్న అమరవీరుడి పేరు చెప్పగలరా? అంటూ ప్రశ్నించారు. ప్రహ్లాద్ పటేల్ ప్రకటనపై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీతు పట్వారీ మంత్రిని విమర్శించారు. ఆయన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని అన్నారు. బీజేపీ అహంకారం ఎంత స్థాయికి చేరుకుందంటే.. వారు ఇప్పుడు ప్రజలను భిచ్చగాళ్లు అని పిలుస్తున్నారని విమర్శలు గుప్పించారు.

కష్టాలతో పోరాడుతున్న వారి ఆశలు, కన్నీళ్లకు ఇది అవమానమన్నారు.

# ఈ ఉష్ణోగ్రతలు తగ్గించేదేలా ?

**మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు దక్షిణ ద్వీపకల్పంలోని ఉత్తర ప్రాంతాలు, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి)**

**తెలిపింది. 1901 తర్వాత అత్యంత వెచ్చని సంవత్సరంగా 2024ని భారత వాతావరణ శాఖ నిర్ధారించింది. ఐఎండి సమాచారం మేరకు గత 124 సంవత్సరాలలో ఈ ఫిబ్రవరి అత్యంత వేడిని నమోదు చేసింది. సగటు ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ. మొదటిసారిగా దేశవ్యాప్తంగా సగటు కనిష్ట ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైంది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యంత వెచ్చని నెల. సగటు గరిష్ట ఉష్ణోగ్రత పరంగా ఫిబ్రవరి 2025 రెండవ అత్యంత ఉష్ణోగ్రత నెలగా మారింది.**



**పరిష్కారాలు :**

**పారిస్ ఒప్పందంలో నిర్ణయించిన విధంగా మనం గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్ కిపరిమితం చేయాలి. శిలాజ ఇందనాలతో నడిచే వాహనాల స్థానంలో బ్యాటరీ వాహనాలను వాడాలి. ఇందుకు ప్రజలను ప్రోత్సహించాలి. సోలార్, గాలి మరలనుపయోగించి విద్యుత్తును తయారు చేసుకోవాలి. గ్రీన్హౌస్ వాయువులను విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులు బదులుగా బయో ఫెర్టిలైజార్స్ వాడాలి. వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యం కారకాలను గుర్తించి వాటిని అపే ప్రయత్నాలు కొనసాగించాలి. కార్బన్ పన్నులను పెంచాలి. ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటాలి. ప్లాస్టిక్లలకు ప్రత్యామ్నాయాలు వెతకాలి. అవసరం మేరకే ఇంట్లో విద్యుత్తును వాడాలి. అధికంగా ఎసిలు వాడకూడదు.వ్యక్తిగత వాహనాలకు బదులుగా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ను వినియోగించాలి. అత్యవసరం అయితేనే విమానాల్లో ప్రయాణించాలి. ప్రజలందరికీ గ్లోబల్ వార్మింగ్ గురించి చైతన్య పరచాలి. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా భూతాపాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి.**

మార్చి నెలలో నెలవారీ గరిష్ట ఉష్ణోగ్రతలు దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉండొచ్చని కొన్ని దక్షిణ ప్రాంతాలలో తప్ప సాధారణం కంటే తక్కువ గరిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని, ఈ కాలంలో వాయువ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాలు తప్ప దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ నెలవారీ కనిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉండొచ్చని, ఇక్కడ సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. ఇటువంటి పరిస్థితులు చూస్తుంటే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశులు ఉనికి ఎలా ఉంటుందో, ఏమో అనే సందేహం కలుగుక మానదు. వీటికి ఎన్నో కారణాలు ఉండవచ్చు. కానీ కారకుడు మాత్రం వంద శాతం మనిషే ! వాడి సుఖం కోసం పర్యావరణాన్ని కాలుష్యం చేసి ప్రకృతి పట్ల తీసుకొన్న అనాలోచిత చర్యలు ఫలితమే ఈ విపత్తులు. ఇటువంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎప్పటి నుండో శాస్త్రవేత్తలు మొత్తుకుంటున్నారు. కర్ణుడు చావుకి కోటి కారణాలు అన్నట్లు ఈ భూతాపానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానమైంది అన్ని రకాల కాలుష్యం అన్నది కాదనలేని వాస్తవం. ధరణికి ఈగతి పట్టడానికి అగ్రదేశాల ఆగడాలే. ఎలా అంటారా అయా దేశాలు వాతావరణానికి చేస్తున్న హానే ఎక్కువ. పారిశ్రామికీకరణ రాకతో భూఉష్ణోగ్రతలు వేగంగా పెరిగాయి. కర్మాగారాల నుండి వెలువడే హానికరమైన ఉద్గారాలు భూతాపాన్ని పెంచుతాయి. మానవ, సహజ కారకాలు రెండూ భూమి వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి.

**గ్లోబల్ వార్మింగ్ కారణమా !**

భూమి వేడెక్కడాన్ని భూతాపం లేదా గ్లోబల్ వార్మింగ్ అంటారు. దీనికి కారణం వాతావరణంలో పెరుగుతున్న గ్రీన్హౌస్ వాయువులే ! వాతావరణంలో వేడిని బంధించే వాయువులను గ్రీన్‌హౌస్ వాయువులు అంటారు. పగటిపూట సూర్యుడు భూవాతావరణాన్ని వేడి చేస్తాడు. రాత్రి సమయంలో భూమి చల్లబడినప్పుడు వేడి తిరిగి వాతావరణంలోకి ప్రసరిస్తుంది. ఈ ప్రక్రియలో భూ వాతావరణంలోని గ్రీన్హౌస్ వాయువుల ద్వారా వేడిని గ్రహించబడుతుంది. ఇది భూమి ఉపరితలం వేడెక్కేలా చేస్తుంది. సూర్యుని నుండి ఉష్ణశక్తి భూమికి చేరినప్పుడు భూమి ఈ శక్తిలో కొంత భాగాన్ని గ్రహిస్తుంది. మిగిలిన భాగాన్ని వేడిగా అంతరిక్షంలోకి ప్రసరిస్తుంది. భూమి యొక్క ఉపరితల ఉష్ణోగ్రత ఇన్కమింగ్, అవుట్గోయింగ్ శక్తి మధ్య ఈ సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది. శక్తి సమతుల్యతలో మార్పు భూమి యొక్క సగటు ఉష్ణోగ్రత వెచ్చగా లేదా చల్లగా మారుతుంది. ఇది దిగువ వాతావరణంలో భూమిపైన, మహాసముద్రాలలో అనేక ఇతర మార్పులకు దారితీస్తుంది.

**గ్రీన్హౌస్ లేదా హరిత వాయువులు :**

కార్బన్డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్, ఫ్లోరినేటెడ్లను గ్రీన్హౌస్ వాయువులనంటారు. మానవ కార్యకలాపాల కారణంగా పారిశ్రామిక విప్లవం నుండి కీలకమైన గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రతలు పెరిగాయి. కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ సాంద్రతలు గత ఎనిమిది లక్షల సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు భూమి వాతావరణంలో అధికంగా ఉన్నాయి. పారిశ్రామిక పూర్వ కాలంలో ఉష్ణోగ్రతతో పోలిస్తే " రెండు డిగ్రీల సెల్సియస్ పెరుగుదల సహజ పర్యావరణం, మానవ ఆరోగ్య శ్రేయస్సుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపడంతోపాటు వాతావరణంలో ప్రమాదకరమైన మార్పులు సంభవించే ప్రమాదం ఉంది." ఈ కారణాన ఉష్ణోగ్రత పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేయాలని అంతర్జాతీయంగా నిర్ణయించడం జరిగింది. మానవ ప్రేరిత భూతాపం ప్రస్తుతం దశాబ్దానికి 0.2 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతోంది. ఏడాదికి సుమారు 30 బిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను వాతావరణంలోకి విడుదలవుతుంది. పారిశ్రామిక పూర్వ కాలం నుండి ప్రస్తుతానికి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాయువుల సాంద్రతలు వరుసగా 48శాతం, 250 శాతం, 20 శాతం ఎక్కువగా ఉన్నాయి. ఈ వాయువులు వరుసుగా 18 వ శతాబ్దం నుండి దాదాపు 280 పార్ట్స్ పర్ మిలియన్ (పిపియం) నుండి 414 పిపియంకి, 722 పార్ట్స్ పర్ బిలియన్( పిపిబి ) నుండి 1867 పిపిబి కి, 270 పిపిబి నుండి 332 పిపిబి కి పెరిగాయి.

**కారణాలు:**

బొగ్గు, చమురు, శిలాజ ఇంధనాలను కాల్చడం వలన కార్బన్డయాక్సైడ్ , నైట్రస్ఆక్సైడ్లు, ఆవులు గొర్రెలు తమ ఆహారాన్ని జీర్ణం చేసేటప్పుడు మీథేన్, నైట్రోజన్ ఎరువులు నైట్రస్ఆక్సైడ్లును, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లునుండి క్లోరో ఫ్లోరో కార్బన్లు, ఫోమింగ్ ఏజెంట్లు, మంటలు ఆర్పే యంత్రాలు, ద్రావకాలు, పురుగుమందులు , ప్రొపెలెంటలు నుండి క్లోరోఫ్లోరో కార్బన్‌లు, హైడ్రోక్లోరోఫ్లోరోకార్బన్‌లు, హైడ్రోఫ్లోరోకార్బన్‌లు, పెర్ఫ్లోరోకార్బన్‌లు, సల్ఫర్ హెక్సాఫ్లోరైడ్‌లు వంటి ఎఫ్ గ్యాస్లు కారణమవుతున్నాయి.

అటవీ నిర్మూలన, వాహనాల అధిక వినియోగం, పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ కార్యకలాపాలు గ్లోబల్ వార్మింగ్కు కారణాలు. సూర్యుని హానికరమైన రేడియేషన్ల నుండి భూ ఉపరితలాన్ని రక్షించడానికి ఓజోన్ పొర బాధ్యత వహిస్తుంది. కానీ ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్‌ల నుండి విడుదలయ్యే క్లోరోఫ్లోరోకార్బన్లు ఓజోన్ పొర క్షీణతకు కారణమై సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమిని చేరి తద్వారా భూమి ఉష్ణోగ్రత పెరుగుతుంది.

వాతావరణంలోని ఏరోసోల్స్ వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. ఏరోసోల్‌లు చాలా చిన్నవిగా ఉండే సూక్ష్మ (ఘన లేదా ద్రవ) కణాలు. ఇవి పెద్ద కణాల వలె త్వరగా ఉపరితలంపై పడకుండా రోజుల నుండి వారాల వరకు గాలిలో ఉండిపోతాయి. శిలాజ ఇంధనాలు జీవపదార్థాలను కాల్చడం వంటి మానవ కార్యకలాపాలు ఈ పదార్థాల ఉద్గారాలకు దోహదం చేస్తాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వలె కాకుండా ఏరోసోల్‌ల వాతావరణ ప్రభావాలు అవి దేనితో తయారు చేయబడ్డాయి, అవి ఎక్కడ విడుదలవుతాయి అనే దానిపై ఆధారపడి ఉంటాయి. వాటి రంగు ఇతర కారకాలపై ఆధారపడి ఏరోసోల్స్ సూర్యరశ్మిని గ్రహించవచ్చు లేదా ప్రతిబింబిస్తాయి. సూర్యరశ్మిని ప్రతిబింబించే ఏరోసోల్‌లు, అగ్నిపర్వత విస్ఫోటనాల నుండి కణాలు, బొగ్గును కాల్చడం నుండి వెలువడే సల్ఫర్ ఉద్గారాలు వంటివి శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. నలుపు కార్బన్ (మసిలో ఒక భాగం) వంటి సూర్యరశ్మిని గ్రహించేవి వార్మింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి.

క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ అనేది జాతీయ అంతర్జాతీయ వాతావరణ రాజకీయాలలో పారదర్శకతను ప్రారంభించడానికి ఒక సాధనం. ఇటీవల విడుదల చేసిన క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (సిసిపిఐ) 2024లో మనదేశం 7 వ స్థానంలో ఉంది. గత యేడాది 8వ స్థానంలో ఉండేది. డెన్మార్క్, ఎస్టోనియా, ఫిలిప్పిన్స్ దేశాలు వరుసగా 4వ, 5వ, 6వ స్థానాలలో నిలిచాయి. మొదటి మూడు స్థానాలు ఏ దేశానికీ కేటాయించలేదు. సిసిపిఐ యూరోపియన్ యూనియన్తో కలిపి 64 దేశాలకు ర్యాంకింగ్ ఇస్తుంది.



జనక మోహన రావు దుంగ


ఫోన్: 8247045230

# వరుణ్ మ్యాజిక్.. కివీస్‌ను చిత్తు చేసిన భారత్..

- 44 పరుగుల తేడాతో విజయం
- 205 పరుగులకే కివీస్ ఆలౌట్
- రేపు సెమీస్‌లో ఆస్ట్రేలియాతో పోరు

**వారధి, స్టేట్ బ్యూరో:**

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ హ్యాట్రిక్ విజయాలు సాధించింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 44 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 249 రన్స్ చేసింది. అనంతరం న్యూజిలాండ్‌ను 45.3 ఓవర్లలో 205 రన్స్‌కి ఆలౌట్ చేసింది. దీంతో అగ్రస్థానంతో గ్రూప్‌ఏను ముగించింది. కాగా.. ఈ మ్యాచ్‌లో 5 వికెట్లు తీసిన వరుణ్ చక్రవర్తి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నారు.




ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో భారత్ బ్యాటింగ్ చేసింది. ఈ మ్యాచ్ తుది జట్టులో ఒక మార్పుతో టీమిండియా బరిలోకి దిగింది. హర్షిత్ రాణాకు బదులు వరుణ్ చక్రవర్తి తుది జట్టులోకి వచ్చాడు. అయితే ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే గిల్ (2) ఔట్ అయ్యాడు. ఆ తర్వాత కాసేపటికే కెప్టెన్ రోహిత్ శర్మ (15) కూడా పెవిలియన్ చేరాడు. కోహ్లీ కూడా 11 రన్స్ చేసి ఔట్ కావడంతో భారత్ 30 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది.

ఈ దశలో శ్రేయస్ అయ్యర్ (79), అక్షర్ పటేల్ (42) కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. చివర్లో హార్దిక్ పాండ్యా (45 బంతుల్లో 45 రన్స్) సత్తాచాటడంతో టీమిండియా 249/9తో ఇన్నింగ్స్‌ను ముగించింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ అత్యధికంగా 5 వికెట్లు, కైల్ జెమీసన్, విలియమ్ ఓరూర్కే, మిచెల్ శాంట్నర్, రచిన్ రవీంద్ర ఒక్కో వికెట్ పడగొట్టారు.

అనంతరం 250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్.. భారత స్పిన్నర్ల దెబ్బకు పరుగులు చేసేందుకు ఇబ్బంది పడింది. ముఖ్యంగా వరుణ్ చక్రవర్తిని ఎదుర్కొనేందుకు ఆ జట్టు బ్యాటర్లు ఆపసోపాలు పడ్డారు. ఈ టోర్నీలో తొలి మ్యాచ్ ఆడిన వరుణ్.. ఏకంగా 5 వికెట్లు తీసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఓ పక్క కేన్ విలియమ్సన్ (81) పోరాడినా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో కివీస్ 45.3 ఓవర్లలో 205 రన్స్‌కి ఆలౌట్ అయింది.

**భారత బౌలర్లలో వరుణ్ 5 వికెట్లు, కుల్‌దీప్ యాదవ్ 2, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లు ఒక్కో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో గెలిచిన భారత్.. మార్చి 4న ఆస్ట్రేలియాతో సెమీస్‌లో తలపడనుంది.**




# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**వారధి న్యూస్ _ ఆత్మకూరు.,**

ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు నేడు సోమవారం కందూరు రాంరెడ్డి కంటి వైద్యశాల వారిచే ఉచిత కంటి వైద్యం నిర్వహిస్తున్నట్లు తిపుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఫయాజ్ అహ్మద్ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, 50 సంవత్సరాలు పైబడిన వారు కంట్రీ పరీక్ష చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షకు వచ్చేవారు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు ఓటర్ కార్డు ఏదో ఒకటి తీసుకొని రావాలని ఆపరేషన్ అవసరం ఉన్నవారికి తీసుకొని వెళ్లడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఆత్మకూరు, అమరచింత ,నర్వ, తదితర మండలాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఏఐకేఎస్
- తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కోశాధికారి బి వెంకటేష్.

**వారధి న్యూస్_ ఆత్మకూరు.**



అమరచింత మండలంలోని పాము రెడ్డి పల్లి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం చేయించడం జరిగిందని వారు తెలిపారు. దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని రైతుల కొనే ఎరువుల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక భారాలు మోపుతున్నాయని వారు అన్నారు. రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధరను కల్పించి మార్కెట్లో స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో దళారులు రైతులను మోసం చేసే వ్యవస్థ స్వతంత్రం వచ్చి 70 ఏళ్ల పైచిలుకు కావస్తున్న పోవడం లేదని దానికి రూపుమాపి రైతులకు న్యాయబద్ధమైన ధరను కల్పించి పండించిన పంటను ఎండ తీవ్రత వల్ల ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని మరియు మిర్చి రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను ఇవ్వాలని కోరారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోహన్ రాజు శంకర్ నాగరాజు చంద్రయుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా పల్లకి సేవ

**వారధి న్యూస్_ ఆత్మకూరు.**

ఆత్మకూరు పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ చెర్ల పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం 2 వ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం నుండి జాతర మైదానం వరకు పల్లకి సేవ కొనసాగించారు. ప్రధాన వీధుల గుండా పల్లె కోలాటంతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల చైర్మన్ వెంకట నరసింహారావు, కార్యదర్శి మనివర్ధన్ రెడ్డి, ప్రమోషన్ల కమిటీ సభ్యులు పట్టణపుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**వారధి న్యూస్ నారాయణపేట**



నారాయణపేట లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్పి యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.



# 160 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ పనులను పరిశీలించిన ట్రాన్స్కో డైరెక్టర్ జగత్ రెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి :**

వనపర్తి లోని 220/ 132/ 33 కె.వి ఉపకేంద్రమును తెలంగాణ ట్రాన్స్కో డైరెక్టర్ జగత్ రెడ్డి తనిఖీ చేశారు. 2x160 MVA పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఓవర్ లోడ్ కావడం వల్ల నిర్మాణంలో ఉన్నటువంటి మూడవ 160 ఎం వి ఏ పనులను పర్యవేక్షించారు. రానున్న రోజుల్లో పెరిగే విద్యుత్ అవసరాలను తీర్చడానికి నిరంతరాయంగా వ్యవసాయ. గృహ ,వ్యాపార మరియు పరిశ్రమల వినియోగదారులకు విద్యుత్తు అందించాలని క్రింది స్థాయి అధికారులను త్వరితగతిన పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా జడ్చర్ల నుండి తిమ్మాజిపేట వరకు నిర్మాణంలో ఉన్నటువంటి 132 కెవి లైనును కూడా పర్యవేక్షించి త్వరితగతిన పూర్తిచేయాలని క్రింది స్థాయి అధికారులకు వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ మహబూబ్నగర్ ఎస్సీ ఓఎంసీ వాసుదేవరావు,కన్స్ట్రక్షన్ ఈఈ ప్రకాష్, డి ఈ సైదయ్య తదితరులు ఉన్నారు.



# టి 10క్రికెట్ లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

**పెబ్బేరు వారధి న్యూస్02**

మేడ్చల్ జిల్లా ఇ,సి,ఐ,ఎల్ లో గత మూడురోజుల పాటు నిర్వహించిన T 10 అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ లో కామారెడ్డిపై మొదట బ్యాటింగ్ ఎంచుకున్న వనపర్తి జట్టు 10 ఓవర్లలో 108 రన్స్ చేయగా రెండవ ఇన్నింగ్స్ లో కామారెడ్డి 50 రన్స్ కి అల్ అవుట్ కావడం వల్ల 58 పరుగుల తేడాతో వనపర్తి జిల్లా పెబ్బేరు మెడల్ స్కూల్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిడి శ్రీధర్, కోశాధికారి సందీప్ చేతులమీదుగా ట్రోఫీ నగదు బహుమతి 30000 రూపాయలు అందుకోవడం జరిగిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ కుమార్ తెలిపారు.క్రికెట్ జట్టు విద్యార్థులకు ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్ , కోచ్ లు మనోహర్ ,శంకర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,**

దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిసందర్భంగా, జోన్ 7 జోగులాంబ డి ఐ జి ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఐజి కార్యాలయంలో, అలాగే జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పోలీసు అధికారులు ఘన నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలను స్మరించుకున్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ప్రజా సేవ కోసం చేసిన విశేష కృషిని కొనియాడారు. ఆయన అనుసరించిన నిష్పక్షపాత వైఖరి, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను అధికారి గణం గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, శ్రీపాద రావు జీవితం, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో ప్రజా సేవ చేయడానికి ప్రతినిత్యం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కృష్ణయ్య, ఆర్ ఎస్ ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవు

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్

**వారిధి న్యూస్ _ఆత్మకూరు.,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు వనపర్తి జిల్లా పర్యటనలో భాగంగా పోలీసులు తమను అక్రమంగా అరెస్టు చేశారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో సమస్యలు చెప్పుకునేందుకు ప్రజాస్వామ్యంలో హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ తీరును పోలీసుల అత్యుత్సాహాన్ని నిరసిస్తూ ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో నిరసన తెలిపారు.



# పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

- తొలి రోజు ఉపవాస దీక్ష విరమణ

**వారధి న్యూస్ ఆమనగల్లు**

పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు కడ్తాల్ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసము ఉపవాస దీక్షలు ప్రారంభము నేపద్యములో ముస్లిం సోదరుల యొక్క మొదటి రోజు ఉపవాస దీక్ష విరమణ (ఇఫ్తార్) సందర్భముగా ప్రతి సంవత్సరం మాదిరిగా కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో పాత మజీద్( మజీద్ ఖుబా) మరియు కొత్త మజీద్ దగ్గర స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మిలిత సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ ముస్లింలు సోదర భావం కలిగి ఉండాలని మాజీ సర్పంచ్ తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మసీదుల దగ్గర ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో తొలిరోజు ఉపవాస దీక్ష విరమింపజేశారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల సౌకర్యార్థం రంజాన్ మాసం పొడవునా మజీదులో చల్లటి సురక్షితమైన మంచినీరు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మజిద్ పెద్దలు మోలీ సాబ్,అబ్దుల్ రహూఫ్, జావిద్, మాజీ జెడ్పిటిసి సభ్యులు దశరథ్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయకలి, సీనియర్ నాయకులు జహంగీర్ అలీ,రాఘవాచారి, పాండు,ఇర్షద్,ఇమ్రాన్, నాయకులు రామచంద్రయ్య, వెంకటేశ్,మహేష్,చెన్నయ్య, సురేష్,బాబులు,ఎర్రోళ్ల యాదయ్య,రాజు, కరుణాకర్, ప్రశాంత్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్




## ‘రామాయణ’కు ఆస్కార్ కచ్చితంగా వస్తుంది..

నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ‘రామాయణ’గా ఇది రానుంది. తాజాగా ఈ సినిమా గురించి నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. హాలీవుడ్ చిత్రం ‘ఓపెన్ హైమర్’కు వచ్చినంత గుర్తింపు ఈ చిత్రానికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు రామాయణం గొప్పతనం తెలియాలనే లక్ష్యంతోనే దీన్ని తెరకెక్కిస్తున్నట్లు చెప్పారు.‘రామాయణ’కు ఆస్కార్ వస్తుందా అనే ప్రశ్నకు నమిత్ స్పందిస్తూ.. “కచ్చితంగా వస్తుందనే నమ్మకం నాకు ఉంది. ఇందులో విజువల్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. అందుకే ఆస్కార్ సాధించగలదనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. నిజం చెప్పాలంటే ఇది పూర్తిగా మనపైనే ఆధారపడి ఉంది. మనం సినిమాను ఏ స్థాయిలో ప్రచారం చేస్తామనేది ముఖ్యం. ప్రచారం చేయడం పెద్ద బాధ్యత. ఇటీవల ఓ అగ్రహీరో రామాయణం కథను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఆ చిత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. దాన్ని దృష్టిలో పెట్టుకొనే మేం మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇది సున్నితమైన కథ. ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా దీన్ని తెరకెక్కించాలి. ఈ అవకాశం మళ్లీ రాదు. అందుకే జాగ్రత్తగా రూపొందిస్తున్నాం” అని చెప్పారు. ‘రామాయణ’తో భారతీయ కథకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతీసుకురావడమే తన లక్ష్యమని నమిత్ అన్నారు. “దేశం గర్వించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ప్రపంచమంతా ఈ సినిమాను సెలబ్రేట్ చేసుకోవాలి. హాలీవుడ్ సినిమా ‘ఓపెన్ హైమర్’కు ఏ స్థాయిలో గుర్తింపువచ్చిందో తెలిసిందే. అలాంటి గుర్తింపే ఈ సినిమాకు కూడా రావాలి. ఈ సినిమా నిర్మాతల్లో ఒకరిగా ఉండడం నా అదృష్టం. మేం ఈ సినిమాతో చరిత్ర సృష్టించగలమనే నమ్మకం నాకు ఉంది” అని తెలిపారు.రాముడిగా రణ్‌బీర్ కపూర్ సీతగా సాయి పల్లవి కనిపించనున్నారు. రావణాసురుడి పాత్రలో యశ్ నటించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 2026కు, రెండోది 2027లో విడుదల కానుంది.




## ఓటీటీలోకి ‘తండేల్’

హీరోగా నటించిన రీసెంట్ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ‘తండేల్’ . శ్రీకాకుళం జిల్లా డి. మత్స్యలేశం గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు వేటకు వెళ్లి, పాకిస్థాన్ కోస్ట్ గార్డుకు చిక్కి రెండేళ్లు జైలు శిక్ష అనుభవించిన ఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. చందూ మొండేటి దర్శకుడు. సాయిపల్లవి కథానాయిక. ఫిబ్రవరి 7న విడుదలైన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి నాగచైతన్య కెరీర్‌లోనే మంచి కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. మార్చి 7 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. ఈ విషయాన్ని సదరు ఓటీటీ సంస్థ ఎక్స్ వేదికగా తెలియజేసింది.కథేంటంటే: సముద్రంలోకి చేపల వేటకి వెళ్లిన తోటి మత్స్యకారులందరినీ ముందుకు నడిపించే నాయకుడి పేరే తండేల్. తన తండ్రి తండేల్ కావడంతో చిన్ననాటి నుంచే ఆయన దగ్గర్నుంచి నాయకుడు ఎలా ఉండాలో నేర్చుకుంటాడు రాజు (నాగచైతన్య). అలా పెద్దయ్యాక రాజు కూడా అందరి కష్టాల్ని విని వాళ్లకోసం నిలబడటంతో అందరూ అతడిని తండేల్‌గా ఎంచుకుంటారు. రాజుకి చిన్ననాటి స్నేహితురాలైన సత్య (సాయిపల్లవి) అంటే ప్రాణం. రాజు అంటే సత్యకి కూడా చెప్పలేనంత ప్రేమ. ఏడాదిలో తొమ్మిది నెలలు సముద్రంలో వేటతోనే గడిపే రాజు ఎప్పుడెప్పుడు తిరిగొస్తాడా? అని ఎదురు చూస్తూ గడుపుతుంటుంది. ఈసారి వేటకి వెళ్లొచ్చాక పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికొస్తారు. అలా సముద్రంలోకి వెళ్లాక తుపాను కల్లోలం సృష్టిస్తుంది. పాకిస్థాన్ జలాల్లోకి వెళ్లిన రాజు పడవని, అందులోని మత్స్యకారుల్ని అక్కడి అధికారులు బందీలుగా చేసి జైల్లో వేస్తారు. అప్పుడు రాజు కోసం సత్య ఏం చేసింది? సొంతూరు శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యలేశం నుంచి పాకిస్థాన్ సరిహద్దుల వరకూ వెళ్లిన ఆమె రాజుని, ఇతర మత్స్యకారుల్ని విడిపించిందా? రాజు, సత్య కలుసుకున్నారా? తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది.



## సమంత 15 ఏళ్ల జర్నీ.. స్టన్నింగ్ గోల్డెన్ లుక్

టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సమంత.. 15 ఏళ్ల సినిమా ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆమెకు ప్రెస్టీజియస్ అవార్డు లభించింది. తాజాగా చెన్నైలో జరిగిన బిహైండ్ వుడ్స్ గోల్డ్ అవార్డ్స్ వేడుకలో, ‘సిటాడెల్: హనీ బన్నీ’ వెబ్ సిరీస్ లోని ఆమె పాత్రకు బెస్ట్ యాక్ట్రెస్ అవార్డు దక్కింది. ఈ ప్రత్యేక గౌరవాన్ని అందుకున్న సమంత.. తన ఎమోషనల్ జర్నీ గురించి సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపింది.ఈ అవార్డు ఫంక్షన్ కోసం సమంత ఎంచుకున్న లుక్ స్పెషల్ హైలైట్ గా మారింది. అద్భుతమైన గోల్డ్ కలర్ శారీలో మెరిసిపోయిన ఆమె లుక్ రాయల్ ఎలిగెన్స్ ను చూపించింది. మినిమల్ జువెలరీ, సింపుల్ మేకప్ తో తళుక్కున మెరిసిన సమంత.. తన స్టన్నింగ్ లుక్ తో ఫ్యాన్స్ ను ఫిదా చేసింది. ఇంతకుముందు కూడా ట్రెడిషనల్ అవుట్ ఫిట్స్ లో మెస్మరైజ్ చేసిన సమంత.. ఈసారి మరింత గ్లామరస్ గా కనిపించింది.15 ఏళ్ల ఫిల్మీ కెరీర్ లో సమంత అనేక రోల్స్ చేసి ప్రేక్షకులను అలరించింది. ఆమె కెరీర్ లో 'ఏ మాయ చేసావే' ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఆ సినిమా విడుదలైనప్పటి నుంచీ ఆమెకు వరుసగా విజయాలు దక్కాయి. ఆ తర్వాత 'ఎటో వెళ్ళిపోయింది మనసు', 'మనమ్', 'రంగస్థలం', 'మజిలీ' లాంటి బ్లాక్ బస్టర్స్ తో తన స్థాయిని మరింత పెంచుకుంది. బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టి వెబ్ సిరీస్ ‘సిటాడెల్’ తో కొత్త అవతారం ఎత్తింది.ప్రస్తుతం సమంత వ్యక్తిగతంగా కొన్ని హెల్త్ ఇష్యూస్ తో బ్రేక్ తీసుకున్నప్పటికీ, సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫ్యాన్స్ కు టచ్ లోనే ఉంది. ఇటీవల ఆమె తన ఆరోగ్యం మెరుగుపడిందని తెలిపిన విషయం తెలిసిందే. ఇక త్వరలోనే వెండితెరపై మరిన్ని సినిమాలతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. ఇక ఆమె నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటనే ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులకు త్వరలోనే మరో అప్డేట్ ఇవ్వనుందట.





## ఓటీటీ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పిన అదితిరావు హైదరి

బాలీవుడ్‌లో ‘జబ్ వియ్ మెట్, రాక్‌స్టార్, హైవే, లవ్ ఆజ్ కల్’ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలకు దర్శకత్వం వహించారు ఇంతియాజ్ అలీ. తాజాగా ఈ దర్శకుడు ‘ఓ సాథీ రే’ అనే వెబ్ సిరీస్‌తో అసోసియేట్ అయ్యారు. కానీ దర్శకుడిగా కాదు. రైటర్, షో రన్నర్‌గా చేస్తున్నారు. ఈ సిరీస్‌కు అరిఫ్ అలీ దర్శకత్వం వహిస్తున్నారు. లవ్, హ్యూమన్ ఎమోషన్స్ ప్రధానాంశాలుగా ఉన్న ఈ సిరీస్‌లో అదితి రావ్ హైదరీ అర్జున్ రాంపాల్, అవినాష్ తివారీ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.

“ఈ రోజుల్లో అప్పటి వింటేజ్ లవ్ ఫీల్‌ని ఈ సిరీస్‌తో వీక్షకులు అనుభూతి చెందుతారు” అని మేకర్స్ పేర్కొన్నారు. త్వరలోనే ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. హీరో సిద్దార్ర్థ్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత అదితిరావు ఒప్పకున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే! ప్రస్తుతం అదితి.. ఓ సాథిరే సిరీస్‌తో పాటు హీరామండి 2 వెబ్ సిరీస్, లయనెన్స్ అనే హాలీవుడ్ సినిమా చేస్తోంది. అదితిరావు- సిద్దార్థ్ 2024లో పెళ్లి చేసుకున్నారు. ఇద్దరికీ ఇది రెండో పెళ్లి కావడం గమనార్హం.